

వివరాలు మెయిన్‌లో...

## మీ ఆట ముగిసింది.. కాంగ్రెస్ ఆట మొదలైంది


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 01 ఏప్రిల్, 2024 | పేజీలు : 04


# గ్రూప్ తగాదాలకు తావివ్వొద్దు

### యువత మావోయిస్టులకు సహకరించి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### ఆసిఫాబాద్ డిఎస్‌పి సదయ్య

**ప్రజాపక్షం/జైనూర్ :** మే 13 జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎలాంటి అల్లర్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆసిఫాబాద్ డిఎస్‌పి సదయ్య అన్నారు. ఆదివారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో జైనూర్ సిఐ అంజయ్య, జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్, సిర్పూర్‌యు ఎస్ఐ మాధవ్, లింగాపూర్ ఎస్ఐ ప్రవీణ్, సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాకేష్ కుమార్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిఫాబాద్ డిఎస్‌పి సదయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రచారంలో, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత కానీ ఎలాంటి గ్రూప్ తగాదాలు పెట్టుకోవద్దు అని, అందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి పేర్కొన్నారు. గిరిజనులు నివసించే అటవీ





ప్రాంత గ్రామాలలో మావోయిస్ట్ లు సంచరించే అవకాశం ఉందని, యువత కాలం చెల్లిన మావోయిస్ట్ సిద్ధాంతాలకు ఆకర్షితులై వారి బంగారు భవిషత్తును నాశనం చేసుకోవద్దు అని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, సహకరిస్తారని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలని, కమ్యూనిటీ పోలీసింగ్ వల్ల ప్రతి మారుమూల గిరిజన ప్రాంతాల్లో పోలీసులు అందుబాటులో ఉంటున్నారని, అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని పేర్కొన్నారు. యువకులు గంజాయికి బానిస కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్నారు. అలాగే గ్రామంలో ఎవరైనా గంజాయి సాగు చేసిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలి : డిఎస్‌పి

ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా సంప్రదించవచ్చని ఆసిఫాబాద్ డిఎస్‌పి సదయ్య తెలిపారు. ఆదివారం జైనూర్ మండల కేంద్రంలో కవాతు నిర్వహించిన అనంతరం ఆయన జైనూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా సంప్రదించి సమస్య పరిష్కారించుకోవాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా నగదు, మద్యం తరలించొద్దని సూచించారు. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### విలేకరులమని చెప్పి డబ్బులు వసూళ్లకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

### సిరిసిల్ల డిఎస్‌పి చంద్రశేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** విలేకరులమని చెప్పి లారీని అడ్డగించి లారీ ఓనర్ ను భయపెట్టి 20,000/ రూపాయలు వసూలు చేసిన ఐదుగురు వ్యక్తులపైన తంగాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని సిరిసిల్ల డిఎస్‌పి ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో డిఎస్‌పి మాట్లాడారు. తేదీ 30032024 రోజున సాయంత్రం అందాజ ఐదు గంటలకు వేములవాడలోని వరలక్ష్మి రైస్ మిల్ నుండి 600 వడ్ల బస్తాలను తీసుకుని సిద్దిపేటకు వెళుతున్న లారీని జిల్లేల వరకు వెంబడించి, లారీని అడ్డగించి డ్రైవర్ ద్వారా ఓనర్ వివరాలు తెలుసుకొని ఓనర్ కు ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని లేనిచో సంబంధిత అధికారులకు చెప్పి వడ్లపై కేసు నమోదు చేపిస్తామని బెదిరించగా వేములవాడలో ఉన్న రైస్ మిల్లు యజమాని జిల్లెలకు రాగా అక్కడ ఉన్న ఐదుగురు వ్యక్తులు పొన్నం చంద్రమౌళి, దూస రాజేందర్, చౌటపల్లి వెంకటేష్, అవునూరి ప్రశాంత్, నరేష్ లను కలవగా అట్టి వ్యక్తులు మేము విలేకరులమని చెప్పి ఇట్టి లారీ అక్రమంగా పోతుందని మాకు డబ్బులు ఇవ్వాలని లేనిచో పై అధికారులకు చెప్తామని భయపెట్టగా రాత్రి సమయం కావడంతో భయానికి గురైన రైస్ మిల్ యజమాని వద్ద నుండి 20వేల రూపాయలు పైన తెలిపిన ఐదుగురు వ్యక్తులు తీసుకున్నారని బాధితుడు తంగాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నేరానికి పాల్పడిన వ్యక్తులు పరారి లో ఉండగా ఒక విలేకరి చంద్రమౌళిని అరెస్టు చేసి అతని వద్ద నుండి రాత్రి బలవంతంగా తీసుకున్న 20,000/ రూపాయ లు,ఒక హోండా యాక్టివా ద్విచక్ర వాహనం, సెల్ ఫోను స్వాధీన పరచుకోవడం జరిగిందని, నేరానికి పాల్పడిన వారిలో చంద్రమౌళిని ఈరోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని, పరారీలో ఉన్న మిగిలిన నిందుతులను కూడా అరెస్ట్ చేస్తామని ఆయన చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారి వివరాలను ఫోన్ నెంబర్ 87126 56370కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.



# మంత్రి శ్రీధర్‌బాబుకు ముదిరాజ్‌ల సన్మానం

**ప్రజాపక్షం/మంథని :** జాతీయ మేనీఫెస్టో కమిటి చైర్మన్‌గా నియమితులైన రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ముదిరాజ్ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగ కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని టౌన్ అధ్యక్షుడు పోలు శివ, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు గుండారాజు, నాయకులు బయ్య లింగయ్య, నరెడ్ల కిరణ్, నడిపి రాజయ్య, అట్టెం రాజయ్యలతో పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండల కేంద్రంలోని నాగభూషణం పాఠశాల విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన హరిప్రసాద్, సహస్ర, నవోదయలో ఎంపికయ్యారు. అదే విధంగా యూటర్న్ కోచింగ్ సెంటర్ ఠాగూర్ పటేల్ ఎంపిక కావడం జరిగింది. బోథ్ విద్యార్థులు అన్నీ రంగాల్లో ముందుండాలని పలువురు అభినందించారు. ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషమని పాఠశాల ప్రిన్సిపల్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెగడపల్లి పరిధిలోని పెగడపల్లి, ఏడుమోటలపల్లి గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ గోపాల్ రెడ్డి, రైతులు తదితరులున్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక





**ప్రజాపక్షం/చొప్పదండి :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి మండల స్థాయి కమిటీ శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో గొలిపెల్లి మోహన్ అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శిగా కల్లెపల్లి అరవింద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జి.మోహన్, జి.రాజమల్లయ్య, ఎస్.అంజయ్య, కె.రత్నం, ఎస్.శ్రీనివాస్, కె.కనకయ్య, కె.రాజలింగం, కె.శంకరయ్య, కె.శ్రీనివాస్, కె.చంద్రయ్య, టి.రత్నం, పి.శ్రీనివాస్, ఎస్.సునీల్, ప్రశాంత్, హరీష్, చింటూ మండల పరిధిలోని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## గెత్సమనే మందిరంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట :** ఏసుక్రీస్తు మరణించి సమాధి నుంచి మూడవ రోజును యేసు పునరుద్దాన దినంగా ఆదివారం ఈస్టర్‌గా క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని మారుతినగర్‌లో గెత్సమనే ప్రార్థన మందిరంలో కరుణాపురం పాస్టర్ జోజి ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ నిర్వహించారు. పాస్టర్ మాట్లాడుతూ యేసు మనుషుని కుమారుడిగా జన్మించి మరణాన్ని ఓడించి సమాధి నుంచి మూడవరోజు లేచిన రోజును ఈస్టర్ పండుగగా నిర్వహించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. సభ్యులు భద్రయ్య, కొండయ్య, రామనాథం, మల్లయ్య, ఎర్రసారయ్య, రమేష్, , ఎల్లస్వామి, మహేస్, మొదలి తదితరులున్నారు.

## అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం



**ప్రజాపక్షం/ధర్మపురి :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు దేవస్థానం ఉత్సవ కమిటీ అధ్యక్షులు జక్కు రవీందర్ తెలిపారు. ఈ నెల 20న జాతర ప్రారంభమై వైభవంగా కన్నుల పండువగా జరిగి విజయవంతం అయ్యాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. లోక కళ్యాణార్థం ఏటా మార్చి నెలలో జరిగే ఈ ఉత్సవాలకై రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా లు ప్రారంభం నుండి చివరి వరకు ప్రత్యేక దృష్టి సారించి వివిధ శాఖల అధికారులతో అన్ని ఏర్పాట్లు జరిగేలా ఎప్పటికప్పుడు ఆదేశాలిచ్చి అవసరమైన సౌకర్యాలు కల్పించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రవీందర్ పేర్కొన్నారు. అదే విధంగా జాతర విజయవంతానికి తోడ్పాటు అందించిన ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు, వేద పండితులు, పురపాలక శాఖ అధికారులు,పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ట్రాన్స్‌కో, వైద్య సిబ్బంది వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో పాటు జాతర జరిగిన 13 రోజుల పాటు మహాఅన్నదానానికి సహకరించి సేవలందించిన వర్తక వ్యాపారులు, ఆర్యవైశ్య వివిధ కుల సంఘాల దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కు రవీందర్, కమిటీ సభ్యులు ముత్తినేని మల్లేశం, బాదినేని సత్యనారాయణ, రాందేని మొగిలి, దాసరి పురుషోత్తం, ఎదులాపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్థంభంకాడి గణేష్ర, పసుపునూటి శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లసెట్టి సుజాత, కొమురెల్లి పవన్ కుమార్, నేదునూరి శ్రీదర్‌లు పేర్కొన్నారు.

## బాధితుడికి అండగా ఫేస్ బుక్ మిత్రులు



### * బాధితుని కుటుంబానికి రూ.లు 1.22లక్షల సాయం

**ప్రజాపక్షం/ధర్మపురి :** దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై ఇంటికే పరిమితమైన ఓ బాధితుడి కుటుంబానికి వైద్యం, ఇతర ఖర్చుల కోసం ఫేస్ బుక్ వేదికగా మిత్రులు రూ.లు1.22 లక్షల సాయం అందించి అండగా నిలిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పుట్టపర్తి జిల్లా కేంద్రానికి చెందిన పసుపులేటి కృష్ణమూర్తి భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఉపాధి కోసం ఇంటి సమీపాన ఓ చిన్న షెడ్డును అద్దెకు తీసుకుని కిరాణం కొట్టును నిర్వహించేవాడు. దురదృష్టవశాత్తు 2021లో కిరాణ కొట్టులో జరిగిన అగ్ని ప్రమాదంలో సామాగ్రి పూర్తిగా దగ్ధం కాగా కృష్ణమూర్తి సైతం 50శాతంపైగా కాలిపోవడంతో పాటు వెన్నెముకకు తీవ్ర గాయాలు అయ్యాయి. అగ్ని ప్రమాదం జరిగిన నుండి కృష్ణమూర్తికి కర్ర సాయం లేనిదే నిలబడడం కూడా ఇబ్బందిగా మారింది. దీంతో కుటుంబ పోషణ, ఇంటి అద్దె కోసం తన భార్య సరిత కొంత మంది ఇండ్లలో వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. పరిస్థితిని అక్కడి మిత్రుల ద్వారా జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్‌తెలుసుకుని స్పందించాడు. కృష్ణమూర్తి కుటుంబానికి సాయం అందించాలని కోరుతూ మార్చి 4న ఫేస్ బుక్‌లో పోస్టు చేసి బాధితుడి భార్య సరిత బ్యాంక్ ఖాతా వివరాలను పొందుపరిచాడు. పేస్‌బుక్ పోస్టుకు స్పందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు సరిత బ్యాంక్ ఖాతాకు రూ.లు 1.22లక్షలు విరాళం అందించారు. వీరిలో రూ.లు 40వేలు భవిష్యత్ అత్యవసర ఖర్చుల కోసం సరిత పేరుతో బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయగా, మిగతా విరాళాలు వైద్యం ఖర్చులు, ఇంటి అద్దె కోసం వాడుకుంటారని రమేష్ తెలిపారు.

## మోడీ ప్రభుత్వ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ లక్ష్యంగా కొనసాగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుగు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పదేళ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో అనేక ప్రజాభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న లబ్దిదారులను బిజెపి శ్రేణులు నేరుగా కలిసి మోడీ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో మద్దతుగా నిలిచేలా తగిన కృషి చేయాలని కోరారు. శనివారం ఇల్లందకుంట మండలంలో లాబార్థి సంపర్క్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని లబ్దిపొందిన పలువురిని కలుసుకుని మాట్లాడారు. గత పదేళ్లుగా 2014 నుంచి బిజెపి మోదీ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రధానంగా పేదలు, యువత, రైతులు, మహిళలు అభివృద్ధి చెందే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహరాజు, గ్రామబూత్ అధ్యక్షుడు కళాల సంజీవ్, మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఫాక్స్ చైర్మన్ ఎండి షఫీ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గుత్తికొండ రాంబాబు, శక్తి కేంద్ర ఇంచార్జి జంగం సమ్మయ్య, మాజీ సర్పంచ్ కూకట్ల రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కళాల తిరుపతిరెడ్డి, చిరంజీవి, ఎనుగుల సదయ్య, గొర్ల రాజయ్య, సల్పాల రమేష్, గడ్డి రాములు, చెవుల దేవేందర్, మామిడి విజయ్ రెడ్డి, సిద్దు, బోగం మహేష్, మల్లయ్య తదితరులున్నారు.

## ఒడిస్సా లోక్‌సభ పరిశీలకుడిగా రోహిత్‌రావు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఒడిస్సా రాష్ట్రంలో రాబోతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏఐసిసి జాతీయ కమిటీ పలు లోక్‌సభ నియోజకవర్గాలకు గాను పలువురు కాంగ్రెస్ నాయకులను పరిశీలకులుగా నియమించడం జరిగింది. ఈ నియామకాలలో కరీంనగర్ నియోజకవర్గ నేత దివంగత ఎమ్మెస్సార్ మనువడు, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు ఒడిస్సా లోక్‌సభ పరిశీలకులుగా నియమిస్తున్నట్లు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంధర్బంగా మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎల్లవేళలా సేవలు సిద్దంగా ఉన్నానని, ఒడిస్సా ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసే అవకాశాన్ని ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కెసి వేణుగోపాల్, ఏఐసిసి కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సుడా చైర్మన్‌కు శాతవాహన వాకర్స్ సన్మానం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** సుడా చైర్మన్‌గా నియమితులైన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని శాతవాహన యూనిర్సిటీలోని శాతవాహన వాకర్స్ అసోసియేషన్ వాకర్స్ ఆదివారం ఉదయం నడక సమయంలో సన్మానించారు. ఈ సంధర్బంగా అసోసియేషన్ బాద్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ ధర్మారం వెంకటస్వామి, పెరుక రాజేందర్‌లు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న నాయకుడు నరేందర్ రెడ్డి అని, అటువంటి నాయకుడు సుడా చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల అందరం సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ బాద్యులు మ్యాకల నర్సయ్య, శ్యామ్ ప్రసాద్, పోచయ్య పటేల్, మోహనచారి, కనకాచారి, అంజన్ కుమార్, దశరథం తదితరులున్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో రెడ్డి సంఘం ఆద్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు పర్వాటి జయపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వర్ణ కొండాల్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ అమ్మవారికి ప్రతి సంవత్సరం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహిస్తామని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలను చల్లంగా చూడాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒగ్గు కళాకారుల నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి రొట్టాల సంతోష్, కోశాధికారి దాసరి సాగర్, కేతిరెడ్డి కొండాల్‌రెడ్డి, వర్ణ సుధాకర్ రెడ్డి, అభిషేక్, సందీప్, కాంతాల శ్రీనివాస్, పర్వాటి మహిపాల్, రొంటాల సంపత్, బిల్ల చంద్రారెడ్డి, వర్ణ శ్రీనివాస్‌రెడ్డి, దాసరి మధు, వెంకట్ రెడ్డి, కాంతాల కొండాల్‌రెడ్డి, మారెడ్డి తిరుపతిరెడ్డి, రొంటాల సతీష్ రెడ్డి తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ పైన గాని.. ముఖ్యమంత్రి పైన గాని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు




**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** ఎంఎల్ఏ మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన వాక్యాలు హాస్యాస్పదంగా ఉన్నాయి అని TPCC ప్రచార కమిటి సంయుక్త కన్వీనర్ ఎంబడి.రాజేశ్వర్ అన్నారు ఆదివారం నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేశ్వర్ రెడ్డి కి నిర్మల్ ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే నెలకు ఒకసారి నిర్మల్ కు వస్తున్నారు అని అన్నారు నిర్మల్ నియోజకవర్గంలో పర్యటించి ప్రజల నుండి ప్రజా పాలన దరకస్తులు స్వీకరిస్తే మహేశ్వర్ రెడ్డి కి తెలుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల విలువ ఏంటి అనేది అని అన్నారు మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల చేత ఎన్నుకున్న ప్రభుత్వం అని అలాంటి ప్రజా ప్రభుత్వంను పడగొడతాం అనడం ద్వారా మహేశ్వర్ రెడ్డి యావత్ తెలంగాణా రాష్ట్ర ప్రజలను అవమాన పర్చారని వెంటనే ఆయన తెలంగాణా ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు మరోసారి కాంగ్రెస్ పార్టీని గాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ వైస్ చైర్మన్ సూర్యకాంత్ కాంబ్లీ, కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు సత్యనారాయణ, మైనార్టీ సెల్ నాయకులు హమీద్ ఖాన్, కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు కందుల.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య



**ప్రజాపక్షం/వాంకిడి :** భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన వాంకిడి మండలం సోనాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం సోనాపూర్ గ్రామానికి చెందిన కొడప రాము (25)కు రెండేళ్ల క్రితం రాంబాయితో వివాహం జరిగింది. కొద్ది రోజులుగా భార్యభర్తల మధ్య గొడవలు జరగడంతో భార్య తన పుట్టింటికి వెళ్ళింది. ఈ దిగులుతోనే రాము ఆదివారం ఇంటి దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీ కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం ఆలయ ప్రాంగణంలో ఏప్రిల్ 5వ తేదీ శుక్రవారం రోజున శ్రీ కోదండ రామాలయం బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ కోదండ రామాలయం బ్రహ్మోత్సవ కార్యక్రమంలో 5వ తేదీన ఉదయం 9 గంటల నుండి విశ్వక్కవారాధాన, పుణ్యవచనం, రక్షబంధనం, స్వామి వారి కళ్యాణం, అరగోష్టి మహోత్సవ కార్యక్రమాలకు ఆదివారం పోస్టర్ ఆవిష్కరించి ముత్తారం మండల పరిధిలోని గ్రామాలతో పాటు వివిధ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కోదండ రాముల స్వామి వారి పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులకు కోరారు. మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, సదయ్య, రాజయ్య, రమేష్, మధురయ్య పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్ బోల్తా పడి డ్రైవర్ మృతి



**ప్రజాపక్షం/ముత్తారం :** ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ముత్తారం మండల కేంద్రంలోని సరస్వతీ పాఠశాల మార్గంలో ఇటీవలే నూతనంగా వేసిన సిసి రోడ్డు క్యూరింగ్ కోసం వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ నడుపుతున్న తరుణంలో శనివారం ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో తీవ్రగాయాల పాలైన డ్రైవర్ జంబు శ్రీనువాస్ (43) సంవత్సరాలు గల వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. సంఘటన స్థలాన్ని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు పరిశీలించి, మృతుని భార్య దేవక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి కూమరుడు మధుకర్, కూతురు నిరోష ఉన్నారు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని గిరిజన కుటుంబాలు కోరారు.

# అర్చకుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** ధూప దీప నైవేద్యం పథకంలో పని చేస్తున్న అర్చకుల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగు సత్యనారాయణ శర్మ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో నూతన శ్రీ క్రోధినామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శిరీష్ శర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ శర్మలతో కలిసి హాజరై శ్రీ క్రోధినామ పంచాంగ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతు డిడిఎన్ అర్చకులకు పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని, ప్రతీ నెల 5వ తేదీలోపు వేతనాలను క్రమం తప్పకుండా విడుదల చేయాలన్నారు. నూతనంగా అక్టోబర్ మాసంలో నియమించిన అర్చకులకు వేతనాలను చెల్లించాలని, కనీస వేతనంగా రూ. 25వేలు చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దేవాలయాల్లో కమిటీలలో అధికారుల ఒత్తిడిని తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్చకుల సమస్యల పరిష్కారం కోసం సంఘం ఆధ్వర్యంలో పలు తీర్మానాలు చేసి రాష్ట్ర సంఘం, ఉన్నతాధికారులకు విన్నవించనున్నట్లు పేర్కొన్నారు. నూతనంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకమైన సత్యనారాయణ శర్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కోశాధికారి సంతోష శర్మ, ఉపాధ్యక్షులు తిరుపతిచారి, గౌరవ అధ్యక్షులు మహేష్ శర్మ, ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి ప్రశాంత్, అర్చకులు విజయ్కుమార్, సూర్యనారాయణ, కులకర్ణి బాపుదేవ్, అభయ్కుమార్, సతీష్, శంకరయ్య, సత్యనారాయణ, అర్చకులు పాల్గొన్నారు.

# అటెండర్ షేక్ వలీ మరణం తీరని లోటు



**ప్రజాపక్షం/ముత్తారం :** మంచికి మారుపేరుగా సుమారు 20 సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ వలీ మరణం తీరని లోటు అని ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ఎంపీడీవో లలిత పేర్కొన్నారు. ఆదివారం అటెండర్ షేక్ వలీ స్వగ్రామమైన మంథని మున్సిపల్ పట్టణం నివాసంలో మృతుడికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎంపీడీవో కార్యాలయంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ మంచికి మారుపేరుగా ఉన్న అటెండర్ షేకు వలీ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మూడు రోజుల్లోనే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం చెందడం బాధాకరణమని మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నారు. కాగా షేక్ వలీ కుటుంబానికి ఎంపీడీవో కార్యాలయం అధికారులు, సిబ్బంది తమ వంతు ఆర్థిక సాయం అందించారు. కాగా మృతుడు షేక్ వలీ మృతదేహాన్ని ముత్తారం మండలంలోని వివిధ పార్టీల నాయకులు సందర్శించి మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో ఎంపీడీవో కార్యాలయంలోని సూపరింటెండెంట్ రామకృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మణ్, అటెండర్లు, ఫయాజ్, సుజిత్తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన




**కడెం/ప్రజాపక్షం :** కడం పోలీస్ స్టేషన్ లో వాహనదారులకు ఖానాపూర్ ఇన్స్పెక్టర్ ఐ. సైదారావ్ గారు మండల ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో వాహన డ్రైవర్లు భాగస్వాములు కావాలని అన్నారు . ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఐ. సైదారావ్ గారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు, డ్రైవర్లు ప్రయాణికులను వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చి, మీరు కూడా మీ కుటుంబాన్ని కలుసుకొని సంతోషంగా ఉండాలని తెలిపారు. డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని ఇన్స్పెక్టర్ ఐ. సైదారావ్ గారు హెచ్చరించారు. బైక్ లపై వెళ్లేటప్పుడు హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారు డ్రంక్ అండ డ్రైవ్ లో దొరికితే శిక్ష తప్పదని హెచ్చరించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు తమ వాహనానికి సంబంధించిన అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు గ్రామంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు పోలీసులు సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగ ఉంచుతారన్నారు ముఖ్యంగా ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు తమ వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ మరియు వాహన దరుని పేరు మీద తమ వాహనం ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం,అతివేగం తగదని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలన్నారు.

# ముదిరాజ్ సోదరుల సమస్యలను పరిష్కరిస్తాను

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్యను పెద్దపల్లి పట్టణ ముదిరాజ్ కులస్తులు పట్టణంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా సన్మానించారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్యతో పాటు అతని కుమారుడు పెద్దపల్లి మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా కొలిపాక నరసయ్య మాట్లాడుతూ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక కార్మికులు ముదిరాజు కులస్తులు అందరు కలిసి అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు వారికి నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ సాయం అయినా నా వంతుగా చేస్తానని సొసైటీ సంబందించిన సంగం ఏ సమస్య నా ఉంటే నా దృష్టికి వస్తే వారి సమస్య పరిష్కారానికి నా వంతుగా కృషి చేస్తానని కులానికి ప్రభుత్వం నుంచి వచ్చే ఏ లోనైనా నా వంతుగా ప్రతి ఒక్కరికి అందేటట్లు చేస్తానని అన్నారు.

## రైతు నిరసన దీక్షలో ముత్తారం రైతులు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్ తోపాటు బి ఆర్ఎస్ ముఖ్య నేతల ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నిరసన దీక్ష రెండవ రోజు కార్యక్రమంలో ముత్తారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దీక్షకు మద్దతుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి, ముత్తారం మండల బిసి సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,ముత్తారం గ్రామం మాజీ ఉపసర్పంచ్ దేవనూరి సతీష్,మాజీ వార్డు సభ్యులు మల్లేష్,రాగుల రాజేష్ ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నగదు స్వాధీనం



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి సర్కిల్ పరిధిలోని రాయపట్నం అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ఆదివారం తనిఖీలలో రూ.లు 1.33 లక్షల నగదు పట్టుబడినట్లు ధర్మపురి సిఐ ఎలపాటి రాం నర్సింహరెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సరైన దృవపత్రాలు లేకుండా కారులో నగదు తరలిస్తుండగా తనిఖీలలో పట్టుబడగా సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించినట్లు సీఐ రాం నర్సింహ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీలలో వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్, ధర్మపురి ఏఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.


## జై భీమ్ సైనిక దళ్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్‌కి సన్మానం

**ప్రజాపక్షం/ జైపూర్ :** జైపూర్ మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకులు శీలం వెంకటేష్‌ను జై భీమ్ సైనిక్ దళ్ చెన్నూర్ నియోజక ఇంచార్జిగా నియమించిన సందర్భంగా జైపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుల సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి దయాకర్ సూచన మేరకుకుల సంఘం బలోపేతం చేస్తామని, ఆయన అడుగు జాడల్లో నడిచి ఎస్సి, ఎస్టిల ఎదుగుదలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, జైపూర్ మాజీ ఎంపిటిసి మండల కాంగ్రెస్ నాయకులు, నేతకాని సంఘం నియోజకవర్గం ఇంచారి, దుస్స భూమన్న, బానేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమతా సైనిక్ దళ్ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జైనూర్ :** సమతా సైనిక దళ్ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని సమతా సైనిక్ దళ్ కేంద్ర రాష్ట్ర సభ్యులు మార్షల్ రవిచంద్ర జాబాడె అన్నారు. ఆదివారం జైనూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20 నుండి 29వ తేదీ వరకు కెరమెరి మండల కేంద్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ సందర్భంగా ఈ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కెరిమెరి, జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్, గాదిగూడ మండలాల నుండి పెద్ద ఎత్తున యువతీ యువకులు ఈ శిబిరంలొ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గౌతమ బుద్ధుని శాంతి మార్గంతో మంచి అలవాట్లు అలవర్చుకొని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దల్ స్టేట్ కోఆర్డినేషన్ శిలానంద్ కాంబ్లె, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాపేస్ బాన్సొడే, రాష్ట్ర ట్రైనింగ్ ఆఫీసర్ విక్రమ్ కాంబ్లె, డా.బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ యూత్ నాయకులు సిద్ధార్థ సోనికాంబ్లె, సత్యవాణి కాంబ్లె, ఘటనాకర్ వాగ్మారె, అభయ్ కాంబ్లె, అశోక్ కాంబ్లె తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు నియామకం పై హర్షం



**ప్రజాపక్షం/ముత్తారం :** పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును నియమించడం పట్ల మచ్చుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ వార్డ్ సభ్యులు దొంతుల రాకేష్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో కర్ణాటక రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మంత్రి శ్రీధర్ బాబు కీలకమైన నిర్ణయాలు తీసుకొని పార్టీ గెలుపుకు కృషి చేశారు. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్గా మంత్రి శ్రీధర్ బాబు రూపొందించిన మేనిఫెస్టో రాష్ట్రంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శ్రీధర్ బాబును మేనిఫెస్టో చైర్మన్ గా నియమించడం పట్ల నియోజకవర్గ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని దొంతుల రాకేష్ పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు

ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లామండల కేంద్రమైన కమాన్ పూర్ లో రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగంగా నాలుగోవ రోజు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆది వారం అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఇంటింటి నుండి మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ళు , డీ జే సౌండ్ పాటల మధ్య మహిళల నృత్యాలు, యువకుల తీన్మార్ స్టెప్పుల మధ్య ధూమ్ ధామ్ లో మధ్య హుషార్ గా పోచమ్మ బోనాల వేడుక వైభవంగా కొనసాగింది. ఈ పోచమ్మ బోనాల ఉత్సవ వేడుకల్లో గౌడ కులస్తులు, కుల భాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండారంలో కుంకుమ పూజలు

ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామంలోని మహిళలు ఆదివారం సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు. గ్రామంలో భూదేవి, శ్రీదేవి సహిత బొడ్రాయి ప్రతిష్టాపన , పోచమ్మ కొలువు ఉత్సవంలో భాగంగా కుంకుమ పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య కన్నుల పండువగా పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కొత్త గాండ్ల వెంకటేష్ ఇటీవల మృతిచెందగా తల్లి అమృతమ్మకు కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, లయన్ సభ్యుల లయన్ కోలేటి మారుతి, ఇనగంటి భాస్కరరావుల సహాయంతో 50 కిలోల బియ్యంతో పాటు కొంత నగదు ఆది వారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ , లయన్ క్లబ్ సభ్యులు జబ్బర్ ఖాన్ లతో పాటు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బోనాల జాతరలో పాల్గొన్న ఎంఎల్ఎ విజ్జన్న

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలం, మంచరామి గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవంలో, శ్రీ.శ్రీ.శ్రీ పోతురాజు విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వివాహిత మృతి

ప్రజాపక్షం/మంథని : మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన వివాహిత ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. పోతారం గ్రామానికి చెందిన బోగిరి లక్ష్మి అనే మహిళ మంథని మండలం విలోచవరంలో బంధువుల వివాహ వేడుకలకు హాజరైంది. అయితే ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు ఇసుప కూలర్‌కు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు మృతురాలి సోదరుడు బోగి లక్ష్మి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రాజకుమార్‌కు ఉగాది పురస్కార అవార్డు



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : దక్షిణ కాశీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పురస్కారం అవార్డును ను ఆదివారం సుల్తానాబాద్ కు చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అందుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వైఫ్ వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ , లంబోదర కల్చర్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన ఉగాది నంది అవార్డు ప్రధాన సేవ కార్యక్రమంలో ఈ అవార్డు అందుకోవడం జరిగింది, ముఖ్య అతిథిగా ప్రముఖ గాయకులు ఘంటసాల మనవడు పవన్ గంటసాల, చేతుల మీదుగా ఉగాది నంది అవార్డును అందుకున్న తుమ్మ రాజ్ కుమార్ ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నా ఇష్ట దైవమైన వేములవాడ రాజా రాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రం నందు నంది అవార్డుని అందుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మా ఇంటికి సాక్షాత్తు 33 వేల దేవతలు అచ్చినట్టు భావిస్తున్నానని నేను చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు రావడం నాకు చాలా సంతోషంగా ఉందని, నాకు ఇన్ని రోజులుగా సహకరిస్త వస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపినారు ఈ కార్యక్రమంలో లంబోదర కల్చర్ అకాడమీ అధ్యక్షులు కళా అశోక్ వేములవాడ ట్రస్ట్ చైర్మన్ మహేష్ ,దొంపిడి శ్రీనివాస్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్త్యాల మాజీ మహిళ సర్పంచ్ వరించిన కీలక పదవి



చిన్న వయసులో దక్కిన అరుదైన గౌరవం

ప్రజాపక్షం/ రామగిరి : పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళాడిసిసిఉపాధ్యక్షురాలిగా రామగిరి లావణ్య నియమితులు అయ్యారు. వివరాల్లోకి వెళ్తే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ మహిళ మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలుగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు కొలిపాక సుజాత రామగిరి లావణ్యను ఉపాధ్యక్షురాలి గా నియమించగా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రామగిరి లావణ్య మాట్లాడుతూఇన్ని రోజులు ప్రజాసేవలో ఉన్న తన సేవలు గుర్తించిన కాంగ్రెస్ పెద్దలు ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు తన వంతు బాధ్యతను నియమ నిబద్ధతతో నిర్వహిస్తానని తెలుపుతూ మహిళాకాంగ్రెస్ నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి సహకరించిన పెద్దలు పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ రమణ రావుకి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ కి పెద్దపల్లి డిసిసి జిల్లా మహిళా ప్రెసిడెంట్ కొలిపాక సుజాత కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల పట్టణంలోని ఓం సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్య సేవ కేంద్రంను ఆదివారం రోజున ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డా. భోగ శ్రావణి, జగిత్యాల జెడ్పి చైర్మన్ దావా వసంత సురేష్ పలువురు రాజకీయ ప్రముఖులు. జగిత్యాల పట్టణంలోని ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడంతో ద్వారా పేద, మధ్య తరగతి వల్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్కరు తెల్ల రేషన్ కార్డు ఉన్న వాళ్లందరూ ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చేయబడిన వైద్య సేవలను ఉపయోగించుకోవాలని ఓం సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డా. కంభం రూపేష్ ఎంఎస్ఆర్థో ఎముకల కీళ్ల వైద్య నిపుణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దావా సురేష్, రాజశేఖర్, శేర్ మోహన్, సందీప్, అంజన్న, అనిల్ పలువురు నాయకులు, జగిత్యాల హాస్పిటల్ డాక్టర్లు, స్టాఫ్ పాల్గొన్నారు.

# నిర్మల్‌లో రోత రాజకీయాలు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పందుకోవడానికి పడక లేకుంటే ఉంటారేమో కానీ... అధికారం లేకుంటే నేతలు బతకలేకపోతున్నారు.. నిర్మల్ నియోజకవర్గం లో ప్రజలు ఛీ ఛీ కొడుతున్న..... నాయకులు మాత్రం నా మీద ఏం పడలేదులే అనుకుంటున్నారు.. .. ఎంతటికి దిగజారైనా... చేసిన పాపాలను కాపాడుకోవాలంటే... అధికారంలో ఉన్న వారి కాళ్లు కడిగి అయినా సరే చల్లుకోవడానికి సిద్ధపడుతున్నారు. ఇంతటి రోత రాజకీయాలు చూస్తే సిగ్గేస్తుంది. 'స్మశానం ముందు ముగ్గుండదు, రాజకీయ నాయకులకు సిగ్గుండదు' అనే ఒక సినిమా డైలాగ్ నేటి రాజకీయ నాయకులను చూస్తే నిజమేననిపిస్తుంది. నేటి రాజకీయ వ్యవస్థలో నాయకులకు నైతిక విలువలు కొరవడి ఇష్టారీతిన పార్టీలు మారడం చర్చనీయాంశంగా మారుతోంది. జంపు జిలానీల కంపు రోజురోజుకు మూసీ నది మురుగులా పేరుకుపోతోంది. అధికారం ఎక్కడుంటే అక్కడ గద్దల్లా వాలిపోతున్నారు. ఒక పార్టీలో ఉన్నప్పుడు ఎదుటి పార్టీ వారిని చెప్పుకోలేని పదజాలంతో దూషించి వారు మళ్లీ ఒకే గూటికి చేరి చెట్టా పట్టాలేస్కుని తిరగడం రోత రాజకీయానికి పరాకాష్టగా చెప్పవచ్చు. నిన్న చేదు అయిన వాడు నేడు తీపి ఎట్లాయనో దాని మర్మమేంటో తెలియనంత ఎడ్డి జనం కాదు. అధికార పార్టీలోకి ఎందుకు వెళ్లాలి? ఎందుకు వెళుతున్నారు? దీనికిచర్చ అనవసరం. కేవలం రాజకీయ లబ్ధి కోసం, తమ అంగ బలం, అర్థబలాన్ని పెంచుకోవడం కోసమని చెప్పవచ్చు. పదవుల కోసం వెంపర్లాడడం, నిస్సిగ్గుగా పార్టీలు మారడం నేటి రాజకీయాలలో మామూలు అయిపోయింది.ఊసరవెల్లులు సిగ్గు పడుతున్నాయి.క్షణానికో రంగు మార్చే ఊసరవెల్లులు సైతం నేటి రాజకీయ నాయకులను చూసి సిగ్గుపడుతున్నాయంటే అతిశయోక్తి ఎంత మాత్రమూ కాదు. ఎన్నికలకు ముందు ఒక పార్టీలో ఉండి ఓడిపోయిన తర్వాత గెలిచిన పార్టీలోకి ఆ పార్టీ కండువా కప్పుకొని మారిపోవడం నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచి తన స్వార్థం, స్వలాభంచూసుకొని పార్టీలు మారడం నేడు సాధారణమైపోయింది. జెండా మోసిన వాడికి పోస్టర్లు అంటించిన వాడికి, నాయకుడికి జేజేలు కొట్టి ఓట్లు వేయించిన కార్యకర్తకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. కాలానుగుణంగా చీదరించుకుంటున్న జనం ఎవరు ఏ పార్టీలో ఉంటున్నారో తెలియని గందరగోళ పరిస్థితి ఆ విలువలకు తిలోదకాలు పదవులు, అధికారం కోసం ఎంతకైనాదిగజారుతారా? రాజకీయాల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకున్న నాయకులు కేవలం తమ స్వార్థం కోసం పార్టీలు మారి ప్రజలతో సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్న నాయకులకు జీవితంలో ఏ పదవి చేపట్టే అవకాశం లేకుండారాజకీయాల్లో అడుగుపెట్టకుండా అనర్హత వేటువేసే రోజు రావాలని ఆకాంక్షిస్తున్నారు.

# నూతన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ



ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ : ఆదివారం రోజున పెద్దపల్లి మండలం రంగపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రాధాకృష్ణ కన్వెన్షన్ A/C ఫంక్షన్ హాల్ మరియు బంక్వెట్ హాల్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడినప్పటి నుండి శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఇలాంటి ఫంక్షన్ హాల్ వల్ల పలువురికి ఉపాధి లభిస్తుందని ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫంక్షన్ హాల్ యజమాని రమేష్ తో పాటు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ కళాశాల అడ్మిషన్ల దందాపై చర్యలు చేపట్టాలి

## ఏబీవీపీ రాష్ట్ర నాయకులు అజయ్

ప్రజాపక్షం/ సుల్తానాబాద్ : ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ కళాశాలలు చేస్తున్న అడ్మిషన్ల దందా పైన వెంటనే చర్యలు చేపట్టాలని ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ అజయ్ అన్నారు. ఈ సందర్భంగా అజయ్ ఆదివారం మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరానికి మరో రెండున్నర నెలలు సమయం ఉన్న అప్పటికి వదిన పేరొందిన కొన్ని విద్యాసంస్థలు ఇప్పటికే 90 శాతం కి పైగా అడ్మిషన్ల పూర్తిచేసి, అడ్మిషన్ ఫీ పేరు మీద 20,000 వరకు వసూల్ చేసారు, అక్రమంగా అడ్మిషన్ ఫీ వసూల్ చేస్తున్న కళాశాలలపై ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా వాళ్లకు వత్తాసు పలకడం శోచనీయం అన్నారు,.ఇంటర్ బోర్డ్ అధికారులు విద్యార్థుల కోసం కాకుండా , కళాశాలల చేతుల్లో కీలుబొమ్మలా మారిపోయారని అన్నారు. ఒకే బ్రాండ్ పేరు మీద వందలాది కళాశాలలు పెట్టి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారు అని ధ్వజమెత్తారు,. కావున ఇప్పటికైనా అక్రమంగా అడ్మిషన్ల ను చేసిన ఇంటర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి . ఈ ఏడాది ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్లు చేపట్టాలని డిమాండ్ చేసారు.

# క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి.



ప్రజాపక్షం/మల్లాపూర్ : యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మినీ క్రికెట్ స్టేడియంలో తన తండ్రి మాజీ సర్పంచ్ గోపిడి రాజారెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న ఎంపిఎల్ క్రికెట్ టోర్నీని ఆదివారం ప్రారంభించారు. ఆటల్లో గెలుపు ఓటమి సహజమని, ప్రతి ఒక్క క్రీడాకారుడు కలిసికట్టుగా మెదిలి టోర్నీ విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట బిజెపి మండలఉపాధ్యాక్షుడు లవంగ శివ, ఆర్గనైజర్లు జీవన్, శ్యాం, స్వామి గౌడ్, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గాదేవి సోమేశ్వర కళ్యాణోత్సవం

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండల కేంద్రంలోని దుర్గాభవానీ అమ్మవారి తొమ్మిదో ఆలయ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా దుర్గాదేవి సోమేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు పల్లకి సేవలో స్వామి వారి ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగింపు చేపట్టగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించగా, ఆలయ ఆవరణలోని మండపంలో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు చిన్నారెడ్డి, రవీందర్, మారుతి, రాజయ్య పాల్గొన్నారు.